GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

బుధవారం 28-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఎన్నికల ప్రక్రియ ఇలా.. తేదీ

ఎన్నికల నోటిఫికేషన్(జనవరి) 28
జాబితాల ప్రదర్శన 28
నామినేషన్ల స్వీకరణ 28
నామినేషన్లకు గడువు 30
నామినేషన్ల పరిశీలన 31
చెల్లిన నామినేషన్ల ప్రకటన 31
అభ్యంతరాల స్వీకరణ(ఫిబ్రవరి) 1
అభ్యంతరాల పరిష్కారం 2
నామినేషన్ల ఉపసంహరణ 3
అభ్యర్థుల ప్రకటన 3
పోలింగ్ తేదీ 11.2.2026 (ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 5గంట వరకు)
ఓట్ల లెక్కింపు 13 ఫిబ్రవరి

# మోగిన నగారా



## ఉమ్మడి జిల్లాలో 1 కార్పొరేషన్, 17 మునిసిపాలిటీల్లో ఎన్నికలు

**మునిసిపల్ ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్? మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. జిల్లాలోని ఐదు మునిసిపాలిటీల్లో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నెల 28వ తేదీ నుం చి నామినేషన్ల ప్రక్రియ ప్రారం భం కానుండగా, ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, ఈ నెల 13న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. షెడ్యూల్ విడుదలతో ఎన్నికల సందడి మొదలైంది.**

**పురపోరుకు షెడ్యూల్విడుదల**
- ఫిబ్రవరి 11న పోలింగ్
- నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ
- ఫిబ్రవరి 13 ఓట్ల లెక్కింపు, 16న మేయర్, చైర్మన్ల ఎన్నికలు



మునిసిపల్ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 11న నల్లగొండ కార్పొరేషన్? సహా ఉమ్మడి జిల్లాలోని మరో 17 మునిసిపాలిటీలకు ఎన్నిక జరగనుంది. రెండు అంచెల ఎన్నికల ప్రక్రియ కొనసాగే మునిసిపల్? ఎన్నికల్లో మొదటి అంచెలో కార్పొరేషన్?లో డివిజన్లకు కార్పొరేటర్లను, మునిసిపాలిటీల్లోని వార్డుల్లో కౌన్సిలర్లను ప్రత్యక్ష ఎన్నికల విధానంలో ఎన్నిక జరుగుతుంది. రెండోదశలో కార్పొరేటర్లతో ఏర్పాటయ్యే నగరపాలకసంస్థ కౌన్సిల్? మెజార్టీ ఓట్లతో మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకుంటే, కౌన్సిలర్లతో ఏర్పాటయ్యే మున్సిపల్? కౌన్సిళ్లు చైర్మన్, వైస్‌చైర్మన్లను

2లో

# చిన్నారిపై కుక్క దాడి



ఖైరతాబాద్, జనవరి 27 : గ్రేటర్‌లో ఎవరికైనా కుక్క కాటు వేస్తే అధికారులపై వేటు తప్పదంటూ జీహెచ్ఎంసీ కమిషనర్ గతేడాది ప్రకటించారు. కానీ నగరంలో కుక్క కాటు ఘటనలు తగ్గడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలు, ఆస్పత్రులు, రద్దీ ప్రాంతాల్లో కుక్కలను నివారించాలని, అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలన్న కమిషనర్? ఆదేశాలను అధికారులు సరిగా పాటించడం లేదన్నట్లు తెలుస్తోంది. గడిచిన నెల రోజులుగా నగరంలో కుక్క కాటు ఘటనలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాజాగా మరో ఘటన జరిగింది. మంగళవారం ఖైరతాబాద్‌లోని న్యూసీఐబీ క్వార్టర్స్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న పాక మల్లికార్జున్, రవళి దంపతుల కుమార్తె శార్వీ (5) వీధి కుక్క కరిచి తీవ్రంగా గాయపర్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం..

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది
- తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య
- మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం



8లో

# మంచిర్యాలలో సమ్మక్క సారలమ్మ జాతరకు పూర్తి అయిన ప్రత్యేక ఏర్పాట్లు

**మంచిర్యాల, 27, క్రైమ్ మిర్రర్** సమ్మక్క సారలమ్మ జాతరకు మంచిర్యాలలో అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి.. మేడారం జాతర సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల గోదావరి నది నది వద్ద సమ్మక సాలమ్మ జాతర పెద్ద ఎత్తున జరుగుతుంది. జాతరకు మంచిర్యాల పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలైన బెల్లంపల్లి ,మందమర్రి, శ్రీరాంపూర్, రామకృష్ణపూర్ తదితర ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తమ కుటుంబాలతో ఇక్కడి సమ్మక్క సారలమ్మ జాతరకు తరలివస్తారు. దాంతో మంచిర్యాల పట్టణంలో అలాగే గోదావరి నది వద్ద సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ప్రజలు లక్షకు పైగా హాజరవుతారు. ఇక్కడి జాతరకు వచ్చే ప్రజలు లేదా భక్తుల కోసం సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి అనగా బుధవారం మూడు రోజులపాటు జరిగే జాతరకు వచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం తాగడానికి, విద్యుత్తు, వసతి సౌకర్యాలతో పాటు పరిసర ప్రాంతాలను చదును చేసి సిద్ధం చేశారు.అలాగే వైద్యం కోసం శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు .కొందరు ప్రైవేటు ఆసుపత్రుల వారు బిరాలను ఏర్పాటు చేయనున్నారు . సమ్మక్క, సారలమ్మ లతోపాటు పడిగిద్ద రాజు ఇతర దేవతల గద్దెలను కూడా ప్రతిష్టించారు. సమ్మక్క, సారలమ్మ అమ్మల గద్దెలను పసుపు,కుంకుమ లాంటి రంగులతో అందంగా తీర్చిదిద్దారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో పోవడానికి సాధారణ దర్శనము అలాగే ప్రత్యేక దర్శనం కోసం



రెండు వేరువేరు క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఇక ఈ జాతరలో పాల్గొని మొక్కులు చెల్లించే భక్తుల కోసం మంచిర్యాల ఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి గోదావరి నది వద్ద జరిగే జాతర వరకు కోళ్లు, బెల్లం, బొమ్మల దుకాణాల ఏర్పాట్లతో ఈ ప్రాంతమంతా జాతర ప్రారంభం కి ఒకరోజు ముందు నుంచే సందడిగా మారింది. ఇప్పటికే గోదావరి నదిలో నీరు లేకపోవడం వల్ల నదిలోని ఇసుకలో టెంట్లు వేసుకుని వ్యాపారస్తులు, అలాగే ప్రజలు తాత్కాలిక నివాసానికి ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం పోలీసు అధికారులు గోదావరి నది తీరం వద్ద క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జాతర నాలుగు రోజులపాటు జరగడానికి భారీ ఎత్తున బందోబస్తు చర్యలను చేపట్టారు.

## పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**మంచిర్యాల, 27,క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని , ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల చూపు బీజేపీ వైపు

**మంచిర్యాల, 27,క్రైమ్ మిర్రర్** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల చూపు బీజేపీ వైపు ఉన్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు . మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ జోన్ 26 (సుందరయ్య కాలనీ), 3 వ డివిజన్ లలో (కృష్ణ కాలనీ) బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారానని నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు . గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో అనేక సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు . మంచిర్యాలలో బీజేపీ మేయర్ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో మంచిర్యాల నగరాన్ని ఒక్క స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, సత్రం రమేష్, బరుపాటి మారుతి, రావణవేణి శ్రీనివాస్, పానుగంటి మధు, బుసారపు తిరుపతి, మహేందర్, సిరికొండ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన నగారా

ఎన్నుకుంటాయి. ఈ ఎన్నికలు పార్టీల గుర్తులపై జరుగనుండడంతో అధికార కాంగటసతో పాటు ప్రతిపక్ష బీఆర్?ఎస్?, బీజేపీ ఈ ఎన్నికలను సవాల్గా తీసుకుంటున్నాయి. ఈ నెల 16న వార్డుల వారీగా, చైర్మన్ల వారీగా రిజర్వేషన్లు ఖరా రు చేయడంతో ఇప్పటికే రాజకీయసందడి కొనసాగుతున్న పురపాలికల్లో బుధవారం నుంచి ఎన్నికల ఘట్టం మొదలవబోతోంది. ఎన్నిక ల ప్రక్రియకు నామినేషన్ల స్వీకరణ మొదలవడంతో అభ్యర్థులను ఎంపికచేసేందుకు రంగం సిద్ధమైంది. నల్లగొండ కార్పొరేషన్? సహా అన్ని మునిసిపాలిటీల్లో ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక నిమిత్తం ప్రక్రియ ప్రారంభించిన రాజకీయపార్టీలు నేడో, రేపో అధికారికంగా అభ్యర్థుల్ని ప్రకటించేందుకు రంగం సిద్ధం చేశారు. అసంతృప్తుల బెడద తప్పించేందుకు టిక్కెట్? ఇవ్వలేకపోతున్న వారికి బుజ్జగింపుల ప్రక్రియ చేపట్టారు. బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకొని ఫిబ్రవరి 16వ తేదీన మేయర్, డిప్యూటీ మేయర్?, చైర్మన్, వైస్‌చైర్మన్ల ఎన్నిక జరిగే వరకు ఉమ్మడి జిల్లా పట్టణ ప్రాంతాల్లో రాజకీయం హోరెక్కనుంది.

**ఉమ్మడి జిల్లాలో ఒక కార్పొరేషన్?, 17 మునిసిపాలిటీల్లో ఎన్నికలు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్?తో పాటుగా మరో 17 మునిసిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్? విడుదలైంది. నకిరేకల్? మునిసిపాలిటీకి రిజర్వేషన్లను ఖరారుచేసినా అక్కడి పాలకవర్గానికి వచ్చే మే నెల వరకు గడువుండడంతో ఆ మునిసిపాలిటీలో వీటితో పాటు ఎన్నికలు జరగడం లేదు. నల్లగొండ కార్పొరేషన్?లో 48 డివిజన్లకు ఎన్నిక జరుగుతుంది. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో ఎన్నికలు జరిగే మిగిలిన 17 మునిసిపాలిటీల్లో 359 వార్డులకు ఫిబ్రవరి 11న పోలింగ్? నిర్వహించనున్నారు.

**ఫిబ్రవరి 11న పోలింగ్?**

నల్లగొండ కార్పొరేషన్?తో పాటు, ఉమ్మడి జిల్లాలో మరో 17 మునిసిపాలిటీల్లో బుధవారం నుంచి కార్పొరేటర్?, కౌన్సిలర్? సీట్లకు నామినేషన్ల స్వీకరణ మొదలవబోతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్? నిర్వహణకు నిర్ణయించిన రాష్ట్ర ఎన్నికల సంఘం నేటి నుంచి నామినేషన్లను స్వీకరించేందుకు వీలుగా షెడ్యూల్? విడుదల చేసింది. ఫిబ్రవరి 13న కౌంటింగ్? నిర్వహించి ఫలితాలు ప్రకటించనుండగా, ఫిబ్రవరి 16న కార్పొరేషన్?లో మేయర్?, డిప్యూటీ మేయర్? పదవులకు, మునిసిపాలిటీలో చైర్మన్?, వైస్?చైర్మన్? పదవులకు ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల షెడ్యూల్? విడుదలయిన తక్షణమే ఎన్నికల ప్రవర్తనానియమావళి అమల్లోకి రావడంతో ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కడివక్కడ నిలిపివేశారు. మునిసిపల్ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతుండడంతో అధికార కాంగట?్?సతో పాటు ప్రతిపక్ష బీఆర్?ఎస్?, బీజేపీలు ఈ ఎన్నికలను సవాల్?గా తీసుకున్నాయి. డివిజన్లు, వార్డుల్లో బలమైన అభ్యర్థులను బరిలో నిలిపి తమ పార్టీ నుంచి గెలిపించుకోవాలని నిర్ణయించాయి. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో అభ్యర్థుల ఎంపికకు అన్నిపార్టీలు కసరత్తు కొనసాగిస్తున్నాయి. నల్లగొండ కార్పొరేషన్?తో పాటు అన్ని మునిసిపాలిటీల్లో కాంగ్రెస్? అభ్యర్థుల ఎంపిక కొలిక్కివచ్చినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల పరిధిలోని కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో కాంగ్రెస్? జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పావులు కదుపుతూ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# తిమ్మాపురం గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కోన్న లక్ష్మీకిష్టయ్య యాదవ్
- మహిళా సంఘాల భవనానికి స్థలపరిశీలన తీర్మానం



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) జనవరి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో జనవరి 26 తేదీ సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. మహిళా సంఘాల భవనం నిర్మాణానికి స్థలం పరిశీలించి, తీర్మానం చేశారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తిరిగి పునప్రారంభించాలనీ, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇంకుడు గుంతలు నిర్మించాలని, యువతకు క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలని, గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న లే అవుట్ ప్లాట్స్ లో ఖాళీగా ఉన్న ప్లాట్లు ఇల్లు లేని వారికి ఇవ్వాలని గ్రామ ప్రజలు గ్రామ సభలో తెలిపారు. దీనికి అనుకూలంగా గ్రామ పంచాయతీ పాలక మండలిలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యాలయం అధికారి గ్రామ ప్రజలకు సభముఖంగా తెలియజేయండి జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు పాల కేంద్రం వద్ద జాతీయ జెండాను అధ్యక్షుడు కందడి అంజిరెడ్డి ఆవిష్కరించారు. మరియు అంగన్వాడీ కేంద్రం వద్ద అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి ఆవిష్కరించారు.అనంతరం గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ కోన్న లక్ష్మీకిష్టయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు మెంబర్లు,వివోఏ అధ్యక్షురాలు పావని, ఏఫ్ఏ, వీబికే,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, అఖిలపక్షం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్వటి అశోక్ కుమార్ వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ ఆదేశాలతో ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ హాల్ నిర్మాణానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌడాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి 6 లక్షల రూపాయలతో స్కూల్ కంపౌండ్ నిర్మాణం చేయడం జరుగుతుందని వారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సిహెచ్ లావణ్య రామాంజనేయులు,ఇంజనీరింగ్ విద్యాసంస్థల అధినేత పాండురంగారెడ్డి,ఉప సర్పంచ్ గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి,పాఠశాల చైర్మన్ శ్రీలత,వెంకటయ్య,విష్ణు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ముజాహిద్పూర్ ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్ బహూకరణ

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పోటీగడ్డ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం సేవాలాల్ యువజన సంఘసభ్యులు ప్రొజెక్టర్ ను బహూకరించారు. విద్యార్థులకు డిజిటల్ విద్యలో నేర్చుకోవడానికి సుమారు 15 వేలు విలువ చేసే ప్రొజెక్టర్ ను ముజాహిద్పూర్ జీహెచ్ఎం జనార్ధన్ రెడ్డి సమక్షంలో పాఠశాల హెచ్ఎం దయాకర్ కు గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు అందజేశారు. పాఠశాలకు ప్రొజెక్టర్ అవసరాన్ని హెచ్ఎం యువకుల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వీటిని పాఠశాలకు బహూకరించామనీ వారు తెలిపారు.ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు .ఈ కార్యక్రమంలో ముజాహిద్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి జనార్ధన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం ఎ దయాకర్, ఉపాధ్యాయులు హాజీ షరీఫ్, సేవాలాల్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్థులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిగి పట్టణ ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగిలో 7.50 కోట్లతో నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి భూమి పూజ



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో రూ.7 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి మంగళవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పరిగి మున్సిపల్ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు, వసతులు, సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన పరిపాలన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ భవనంలో అన్ని విభాగాల కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఒకే చోట మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధానికి గ్రామ ప్రజల తీర్మానం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో నేటి నుండి బెల్టు షాపుల ద్వారా హోటళ్ల ద్వారా గ్రామంలో మద్యం విక్రయించకూడదని 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్,పాలకవర్గం,గ్రామ ప్రజలు, మహిళాసంఘాలు,యువజన సంఘాలు గ్రామంలో సంపూర్ణ మద్యపానానికి తీర్మానం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో మద్యం విక్రయం చేస్తే గ్రామ ప్రజల తీర్మానం ప్రకారం 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో మద్యపానం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రమాదాల బారిన పడి తనువులు చాలిస్తున్నారని గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికై తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి,ఉపసర్పంచ్ బడక శ్రీనివాస్ వార్డు సభ్యులు గూడూరు సుగుణమ్మ,సామ రాజేందర్ రెడ్డి,సామల చైతన్య,బత్తుల భిక్షం వాకిటి కొండల్ రెడ్డి,జక్క వెంకట్ రెడ్డి,సామ రాంరెడ్డి, గుర్రం కిష్టారెడ్డి, యం నవీన్,సునీత, పద్మ,బుచ్చమ్మ, పూలమ్మ,ఎస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 29న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

- ఎంపిడిఓ సునీత



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఈనెల 29న సీఎం కప్ క్రీడాకారులకు మండల స్థాయిలో క్రీడలు నిర్వహించటం జరుగుతుందని ఎంపిడిఓ పి.సునీత తెలిపారు.మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లోజరిగే క్రీడలకు గ్రామస్థాయి క్రీడాకారులు, పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు క్రీడాలలో పాల్గొనాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచి వారు నియోజకవర్గం స్థాయి లో జరిగి సీఎం కప్ క్రీడాలకు ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారు తప్పనిసరి గా సీఎం కప్ పోర్టల్ లో రిజిస్టర్ ను పొంది ఉండాలి.మండల స్థాయి లో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు . క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు 29న ఉ 9.30 గంటలకు నూతనకల్ పీడీ నాగేందర్, కల్పన, సమతకు రిపోర్ట్ చేయాలని సూచించారు.

## సర్వేల్ శ్రీ రామలింగేశ్వర స్వామి 93వ వార్షిక బ్రహ్మోత్సవాలకు

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆహ్వాన పత్రిక అందజేత



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం 93వ వార్షిక బ్రహ్మోత్సవాలు 28-01-2026 నుండి 31-01-2026 వరకు నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి ఆహ్వాన పత్రిక అందజేసిన దేవాలయ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్, ఎనుముల శంకర్ రెడ్డి, సుర్వి గోపీనాథ్ గౌడ్.

## శ్రీ శారద విద్యానిలయం పాఠశాల నూతన గదులు ప్రారంభం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో శ్రీ శారద విద్యా నిలయం పాఠశాల నూతన గదులను గ్రామ సర్పంచ్ వార్ల నర్సింహులు బుయ్యని విజయలక్ష్మి గుయ్యని రాజేశ్వర్ రెడ్డి బుయ్యని రాఘవేందర్ రెడ్డి కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరులాపూర్ గ్రామంలో గత 30 సంవత్సరాల నుంచి మెరుగైన విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యకు పంపిన శ్రీ శారద విద్య నిలయం పాఠశాల కరస్పాండెంట్ ప్రధాన ఉపాధ్యాయులు తమన్నాను 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, వార్ల సాయి, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు చేయూత అందించిన వారికి ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం అందించిన ఎస్సై గంగాధర్ తండ్రి సంగయ్యను పాఠశాల ఆవరణలో ఏర్పాటుకు సిసి కెమెరాలు అందించిన ఉప సర్పంచ్ వడ్డే లక్ష్మి వెంకటయ్యను పదవ తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోత్సాహంగ నగదు రూపంలో అందించిన ఉపాధ్యక్షులు శివ శంకర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఏంకంటి సుధారాములు జంగం గణేష్ గౌడ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ గ్రామ సర్పంచ్, ఎర్రం పోటి మల్లేష్ నాయకులతో కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు రఘు, గుండుమల్ల ఆనంద్, మాజీ సర్పంచ్ బొలుసని బాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు, ఇంటలిజెన్స్ ఎస్ బి మాలి రామచందర్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పోటీ చంద్రయ్య, ఎర్రం బచ్చన్న ఎర్రం నర్సింహులు, ఎరుకలి బుచ్చయ్య, యువజన సంఘాల సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- అన్వర్ పాషాకు రూ.2.20 లక్షల చెక్కు అందజేత
- మంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఏదులాపురం మున్సిపాలిటీ : అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) భరోసానిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్? అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ.2,20,000 మంజూరయ్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో



ఇన్ ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కంకణవనం పూజతో ప్రారంభమైన సమ్మక్క-సారలమ్మ జాతర

**మందమర్రి జనవరి 27 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియా ఆర్కే వన్-1ఏ గని సమీపంలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా మంగళవారం కంకణవనం పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1986 సంవత్సరం నుంచి సుమారు 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో వన జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. మేడారం నుంచి వచ్చిన కోయ పూజారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, 'కంకణవనం' కార్యక్రమంతో జాతరను లాంఛనంగా ప్రారంభించారని పేర్కొన్నారు.ఫిబ్రవరి 28 బుధవారం సాయంత్రం 4.30 గంటలకు సారలమ్మ గద్దెపైకి రానున్నారని తెలిపారు. అదే సమయంలో పగిడిద్ద రాజు, గోవింద రాజుల రాక కూడా జరగనుందని చెప్పారు. ఫిబ్రవరి 29 సాయంత్రం సమ్మక్క తల్లి గద్దెపైకి కొలువుదీరనుండగా, మార్చి



31న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుందని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పరిసర ప్రాంతాల ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని జిఎం కోరారు.

## వైరా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు..

**పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం మధిర నగరాన్ని వరద ముప్పు నుంచి శాశ్వతంగా రక్షించే దిశగా వైరా నదిపై 65 కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..

## క్రీడలు శారీరక మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

- యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలి
- టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందింప చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధి ఇందిరాగాంధీ పురంలో కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటి యువత క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుక్కల రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, వరహాల స్వామి, నవాబ్, వినయ్, హమీద్, నర్సింగ్, అహ్మద్ ఖాన్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.





# సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి

**జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్**

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమైతుందని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గాజులరామారం సర్కిల్ల గద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో దేవమ్మ బస్తి నూతన కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్పొరేటర్ జగన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్, దేవమ్మ బస్తి అధ్యక్షులు బసవేశ్వర్, జనరల్ సెక్రటరీ మహేందర్ గౌడ్, శ్యాం కుమార్, రాంప్రసాద్ సంతోష్, ప్రవీణ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి గణపతి దేవాలయ పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్ట కు రూ.1,51,000 వేల విరాళం అందజేత

**ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు**

**సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్**



**కూకట్ పల్లి, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా ఉంటాయని సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని ఛత్రినాక లోగల శ్రీ శక్తి గణపతి దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన ప్రధాన విగ్రహానికి దివంగత పుప్పాల పరమేశ్వరరావు జ్ఞాపకార్థం సతీమణి ప్రమీల దేవి కుటుంబ సభ్యులతో కలిసి ఛత్రినాక వ్యవస్థాపక అధ్యక్షులు పసునూరి పురుషోత్తం చారి, పుప్పాల రఘు, ప్రధాన కార్యదర్శి, రాకేష్ షిండే, కోశాధికారికి రూ. 1,51,000 వేల విరాళాన్ని అందజేశారు. అనంతరం పుప్పాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆలయాలకు విరాళం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, నిరుపేదలకు చేయూతనిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల జ్యోతి, పుప్పాల అనిల్ కుమార్, పుప్పాల అశ్విన్, పుప్పాల ఆదర్శకుమార్, బంటి పుప్పాల, మిఖిల్ పుప్పాల, మనవాళ్లు, మనవరాళ్లు, కుంట అరవింద్ ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు.

# ప్రాణాంతక 'చైనా మాంజా'పై పోలీసుల అవగాహన కార్యక్రమం

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**సీఐ నరసింహ రాజు**

**బాలానగర్, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** నగరంలో నిషేధిత 'చైనా మాంజా' మరో పసిప్రాణాన్ని బలిగొన్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ విషాద ఘటన నేపథ్యంలో బాలానగర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. గాలిపటాల పండుగ వేళ మరిన్ని ప్రాణాలు గాలిలో కలవకుండా ఉండేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మంగళవారం సాయంత్రం ఓల్డ్ ఎయిర్?పోర్ట్ రోడ్డులో బాలానగర్ పోలీసులు బాటసారులకు, వాహనదారులకు చైనా మాంజా వల్ల కలిగే ముప్పును వివరించారు. నైలాన్ లేదా సింథటిక్ దారంతో తయారయ్యే ఈ మాంజా మనుషులకే కాకుండా, పక్షులకు కూడా ప్రాణాంతకంగా మారుతోందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ మాట్లాడుతూ, ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా రవాణా



చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హనుమయ్య, హెచ్?జీ మల్లేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొని ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.

# ఆత్మచింతన, శాంతి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించడంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ కృషి విశేషం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కూకట్ పల్లి, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ సాయి నగర్ లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన "విశ్వ శాంతి భవనం" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, బ్రహ్మ కుమారీస్ రూరల్ వింగ్ వైస్ చైర్మన్ డాక్టర్ బి.కె.రాజు భైజి తో కలిసి నూతన భవనాన్ని, ధ్యాన కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చైతన్యం, మానవ విలువలు, శాంతి సందేశాన్ని సమాజానికి విస్తృతంగా చేరవేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ భవనం, ప్రజలకు మార్గదర్శకంగా నిలవనుందన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ గత అనేక దశాబ్దాలుగా ఆత్మచింతన, శాంతి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తూ, సమాజంలో శాంతి సౌహార్దాలను బలోపేతం చేస్తోంది. ఈ "విశ్వ శాంతి భవనం" ద్వారా యువతకు, మహిళలకు, సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహన, ధ్యానం, నైతిక జీవన విధానం పట్ల ప్రేరణ



లభించనుంది. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి తోడ్పడిన బ్రహ్మకుమారీస్ నిర్వాహకులకు, సేవాదారులకు, భక్తులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బ్రహ్మ కుమారీస్ ఇంచార్జి బి.కె.సరోజినీ, బి.కె.జ్యోతి, బి.కె.మంజు, బి.కె.మాధవి, బి.కె.సత్యనారాయణ, బి.కె.సుధాకర్, బి.కె.నాందేవ్, నాయకులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** గత ఎనిమిది రోజులుగా కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ లో నాలుగు లక్షలకి పైగా నివాసం ఉంటున్న ప్రజల మనోభావాల్ని అర్థం చేసుకోని కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుని రద్దు చేయాలని కోరుతూ ప్రజాపాలనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమాలని కంటోన్మెంట్ ప్రజలకు మరింత చేరువ కావాలంటే కంటోన్మెంట్ బోర్డు రద్దుకి తోడ్పడాలని, గత ప్రభుత్వం లాగా కేంద్ర ప్రభుత్వంతో అభివృద్ధి విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాలని దానిలో భాగంగా కంటోన్మెంట్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ బోర్డుని తక్షణమే రద్దు చేయాలని కోరుకున్నారు. గతంలో సిటీకి దూరంగా కంటోన్మెంట్ ఉండేదని కానీ ఇప్పుడు కంటోన్మెంట్ సిటీలో ఒక ముఖ్య భాగంగా ఉందని దీనిని అభివృద్ధి చేయాలంటే కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన బోర్డు రద్దుచేసి జిహెచ్ఎంసి లో విలీనానికి, కంటోన్మెంట్ అభివృద్ధికి తమ వంతు బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, అంజి, సందీప్ పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యంలో గుర్తించి వారికి గౌరవేతనం కల్పించాలి

**రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్కచర్ల గ్రామ వార్డ్ మెంబర్ సిహెచ్ వెంకటేష్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రజాస్వామ్యంలో గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లను గుర్తించి వారికి గౌరవేతనం కల్పించాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్కచర్ల గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ సిహెచ్ వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో వార్డు మెంబర్లు పునాది లాంటి వారిని, గ్రామంలోని వార్డులో ఉన్న సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. గ్రామ పంచాయతీలలో ప్రజల యొక్క మౌలిక వసతులైన నీరు రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు తదితర సమస్యలు గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. అందుకే గ్రామ వార్డు మెంబర్లకు గౌరవ వేతనం కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని వారు కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య**

**చౌటుప్పల్. జనవరి 27. క్రైమ్ మిర్రర్:** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. మంగళవారం సీపీఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో ప్రజల మౌళిక వసతులైన నీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్యం, సీసీ రోడ్ల నిర్మాణం కోసం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. కమ్యూనిస్ట్ లు ఎల్లప్పుడు ప్రజా సంక్షేమం కోసమే పాటుపడతారని,సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారం కోసఃశీ రాజీలేకుండ పోరాటం చేసేవాళ్ళు కమ్యూనిస్టులని అన్నారు.ఎన్నికల్లో అనేకమంది ప్రజల సమస్యలు మీద అవగాహన లేకున్నా, కేవలం ఆర్థిక బలాన్ని నమ్ముకొని పోటీకి సిద్ధమవుతున్నారన్నారు. ప్రజలంతా గమనించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్ట్ లని అన్నారు.ఎన్నికల వేల అనేక ప్రలోబాలకు గురి చేసి ఓట్లు వేయించుకొని తర్వాత ప్రజాసమస్యల్ని విస్మరించే వాళ్ళకి తగిన గుణపాఠం చెప్పాలని, అనునిత్యం ప్రజల కోసఃశీ, ప్రజల గొంతుగా పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కొండూరి వెంకటేష్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్,దాసరి అంజయ్య,బోయ మంకులు,దాసరి మనోహర్,గంగనాబోయిన నర్సింహా, గుండెబోయిన భాస్కర్, నీళ్ల బిక్షపతి, దాసరి కృష్ణ,బేధరకోట యాదయ్య పాల్గొన్నారు.




# గ్రామ కార్యదర్శి చింతల బాబుకు ఘన సన్మానం

**చౌటుప్పల్. జనవరి 27. క్రైమ్ మిర్రర్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా వలిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా సేవలందిస్తున్న చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన చింతల బాబుకు ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శిగా జనవరి 26న కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసాపత్రాన్ని అందుకోవడంతో మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అభ్యుదయ యూత్ అసోసియేషన్ సభ్యుడైన చింతల బాబు వలిగొండలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఉత్తమంగా విధులు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని వారికి ఇవ్వడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు. మునుముందు ప్రభుత్వ అధికారిగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చింతల బాబు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీలో 13 సంవత్సరాలు సభార్డినేటర్ గా పని చేయడంతో ప్రమోషన్ గా వలిగొండ గ్రామపంచాయతీకి బిల్ కలెక్టర్ గా సేవలందించానని, ఆ తదుపరి చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామపంచాయతీకి మొట్టమొదటిసారిగా గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించానని తెలిపారు. అనంతరం వలిగొండ గ్రామపంచాయతీకి కార్యదర్శిగా మూడు సంవత్సరముల నుండి విధులు నిర్వహిస్తున్నడంతో తన



యొక్క విధులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ కార్యదర్శిగా సేవ ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అందుకోవడం చాలా ఆనందాన్ని కలగజేసిందని తెలిపారు. ఈ ఉత్సాహంతో మునుముందు గ్రామపంచాయతీకి మరింత సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ పురస్కారం అందుకున్న తరుణంలో తన చిన్ననాటి మిత్రులు తనను సన్మానించినందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో అభ్యుదయ యూత్ గౌరవ అధ్యక్షులు వర్కల కుమార్ గౌడ్, అధ్యక్షులు తొర్పునూరి బాబు, గౌరవ సలహాదారులు మొగుదాల రాములు గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్,చెరుకు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తొర్పునూరి రవి, సభ్యులు తొర్పునూరి మల్లేష్, మార్గం నరసింహ, ఎర్రసాని శ్రీనివాస్ యాదవ్, బొమ్మిరెడ్డి జీవన్ రెడ్డి, మోగుదాల రాకేష్, తూర్పునూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో ఆశ్రమం కోల్పోయిన నగేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మాజీ ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి**

నాంపల్లి మండలం పరిధిలోని నేరళ్లపల్లిలో ఈనెల 21 న విద్యుద్ఘాతంతో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన పొగాకు నగేష్ కుటుంబానికి మంగళ వారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 1,50,000 రూపాయలు అందించారు. చండూరులో జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, గ్రామ సర్పంచ్ సాగర్ల యాదయ్య, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, బి ఆర్ ఎస్ నాయకులు వీరమళ్ళ బిక్షం, కర్నాటి లింగస్వామి,వార్డు మెంబర్లు ఎరుకలి సత్యనారాయణ, కామళ్ళ మహేష్, ఇంకా ఉడత



శంకరయ్య, మురళి, వంగూరి నగేష్, బచ్చనబోయిన వెంకన్న, పొగాకు సైదయ్య, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ ప్రజా ప్రతినిధులకు సన్మానం





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలిచిన గౌడ ప్రజాప్రతినిధులకు వలిగొండ మండల కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. జాలుకాలువ సర్పంచ్ మద్దెల మంజుల సందీప్ గౌడ్, లింగరాజుపల్లి సర్పంచ్ బోడిగే లింగస్వామి గౌడ్ మాందాపురం సర్పంచ్ దంతూరి యాదమ్మ ఆంజనేయులు గౌడ్, ఏదుళ్ళగూడెం సర్పంచ్ కొంతం శ్రీనివాస్ గౌడ్,మరియు ఉపసర్పంచ్ నారగోనీ అశోక్ గౌడ్ లను సన్మానించి మెమౌంట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి పల్సం స్వామి,మాట్లాడుతూ గౌడ ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధికి గౌడ సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు రేఖల లక్ష్మీనారాయణ మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశం మండల కమిటీ సభ్యులు శంకరయ్య, మారయ్య,గంధమల్ల గోపాల్,కొమ్మ గాని అంజయ్య,పలు గ్రామాల సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# చైనీస్ మాంజా వాడకం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రత్యేకంగా అవగాహన

- చైనా మంజను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, కూకట్ పల్లి సీఐ వెంకటసుబ్బారావు





**కూకట్ పల్లి, జనవరి 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి నగర్, బాగ్ అమీర్ ప్రాంతంలో ప్రజా అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్?పల్లి ఎస్?హెచ్?ఓ వెంకట సుబ్బారావు, ఎస్?ఐలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖీ చర్చించి ప్రజా భద్రత, నేర నివారణ, ట్రాఫిక్ నియమాలు పాటించడం, అలాగే పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. అదేవిధంగా చైనీస్ మాంజా వాడకం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఇది చట్ట విరుద్ధమని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు, జంతువులకు ప్రాణాపాయం కలిగిస్తుందని వివరించారు. చైనీస్ మాంజా వాడకం, విక్రయం లేదా నిల్వ చేయరాదని స్పష్టంగా సూచించి, ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజలందరితో చైనీస్ మాంజా వాడబోమని, విక్రయించబోమని మరియు ఇతరులను కూడా వాడనివ్వబోమని ప్రమాణం చేయించారు. ఈ సమావేశంలో ప్రజలు చురుకుగా పాల్గొని, పోలీస్ శాఖ తీసుకున్న ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

# అంగన్ వాడీ కేంద్రాల్లో అడ్మిషన్లు పెంచాలి: జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్





**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పట్టణంలోని రా+ గార్డెన్ లో జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడీ టీచర్లకు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి (ఐసీడీఎస్) రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ప్రీ-స్కూల్ అడ్మిషన్లు: అంగన్?వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య తక్కువగా ఉన్న చోట టీచర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను సెంటర్లలో చేర్పించాలి. విద్యుత్ సౌకర్యం: ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా అయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోషకాహారం: 7 నెలల నుండి 3 ఏళ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే కోడిగుడ్లు, బాలామృతం సక్రమంగా పంపిణీ చేయాలి. బాలామృతం వల్ల కలిగే ప్రయోజనాలను తల్లులకు వివరించాలి. ఈ సమావేశంలో జగిత్యాల ప్రాజెక్ట్ సీడీపీఓ మమత, సూపర్ వైజర్లు (రాజశ్రీ, కవిత రాణి, పద్మావతి తదితరులు), పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, జిల్లా మహిళా శక్తి ప్రతినిధులు గౌతమి, స్వప్న, సఖి కేంద్రం నుండి శారద, షీ టీమ్ కానిస్టేబుల్ పూజిత మరియు అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆరుగురు గంజాయి నిందితులకు రిమాండ్

- 6 కేజీల గంజాయి, ఒక బైక్, ఐదు సెల్ ఫోన్ లు స్వాధీనం
- గంజాయి విక్రయాలు జరిపినా, గంజాయి వినియోగించినా కఠిన చర్యలు
- హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :**గంజాయి కేసులో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు తెలిపారు. పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు రామస్వామి గట్టు వద్ద కొందరు వ్యక్తులు గంజాయి కొనుక్కొని వచ్చి గంజాయిని అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం అందుకున్న ఎస్ఐ , సిబ్బందితో యుక్తంగా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. మంగళవారం సీఐ , స్థానిక ఎస్ఐ తో కలిసి స్థానిక పోలీస్?స్టేషన్? లో వివరాలు వెల్లడించారు. హుజూర్నగర్ ఎస్ఐ కి రామస్వామి గట్టు వద్ద కొందరు వ్యక్తులు గంజాయి కొనుక్కొని వచ్చి గంజాయిని అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం అందుకున్న ఎస్ఐ , సిబ్బందితో యుక్తంగా రామస్వామి గట్టుకు వెళ్లి అక్కడ మాటు వేయగా అక్కడ ఆరుగురు వ్యక్తులు అయిన వీరమల్ల ఉపేందర్ ,కాస జయంత్ కెన్ని , సాముల ప్రతాప్ రెడ్డి, చిల్ల వికాస్, సయ్యద్ రహమద్ బాబా, జడలింగస్వామి దగడ్ సాయి వీరు అందరూ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వారు, ఇట్టి కేసు నందు వీరమల్ల ఉపేందర్ అను నతడు తన మోటార్ సైకల్ ను హైదరాబాద్ లో రూ. 20,000/- అమ్మి ఆ డబ్బులతో ఒడిషా రాష్ట్రం నందు 6 కేజీల గంజాయిను కొనుగోలు చేసినారు. తరవాత వీరమల్ల ఉపేందర్, కాస జయంత్ అను ఇద్దరు గంజాయి కొనుక్కొని వచ్చి అట్టి దానిని అమ్ముకొనుటనికి ప్రయత్నించగా మిగిలిన వారు వాటిని కొనుగోలు చేయుటకోసం అందరూ వచ్చి అక్కడ ఉండగా అట్టి వారిని పట్టు బడి చేసి వారి నుండి 6 కేజీల గంజాయి, ఒక బైక్ మరియు ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిని కోర్ట్ నందు హాజరుపర్చనైనదని సీఐ తెలిపారు.

# అందరివాడు అంబేద్కర్

- స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్...



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ప్రపంచ దర్శనీకుడు బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందరివాడని టి ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం టి ఎన్ జి ఓస్ కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, నాయకులు బిట్లా ప్రవీణ్ కుమార్ అందజేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని టీఎన్జీవోస్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయన ఒక వర్గానికో, మతానికో పరిమితంకాదాని ప్రతీఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ చిత్రపటాలు అన్ని కార్యాలయంలో ఉండడం ఒక గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిజిఓస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ టిఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ భూసా చంద్రశేఖర్, మహిళా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, నెల్లూరి రవి, టీఎన్జీవోస్ నగర కోశాధికారి కొప్పుల దిలీప్, నాయకులు కందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

- బిఎస్పి పార్టీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎర్ర యాదమ్మ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపల్ 11వ వార్డ్ కౌన్సిలర్ గా బహుజన సమాజ్ పార్టీ నుండి ఎర్ర యాదమ్మ బరిలో దిగుతున్నారు. మున్సిపల్ ఎలక్షన్ లో 11వ వార్డు కౌన్సిలర్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు పట్టణాలను ఏమాత్రం పట్టించుకోలేదని దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం లేదని తెలిపారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు.. రానున్న కల్వకుర్తి మున్సిపల్ ఎలక్షన్లో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ నుంచి నిలబడుతున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్ర యాదమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. బావుజన సమాజ్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పేదల పార్టీ ని ఆదరించి ఓట్లు వేయాలని తెలిపారు. 11వ వార్డ్ కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం..



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మధిర జనవరి 27:**దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డిప్యూటీ సీఎం, తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం మన ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఉన్నత విద్య అభ్యసించే వారికి 5% రిజర్వేషన్ అందిస్తుందని, +ూ 34 ద్వారా దివ్యాంగ ఉద్యోగస్థులకు ఎక్కడ ఉద్యోగం చేస్తే అక్కడే ప్రమోషన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందని, 100 కోట్లు బడ్జెట్ కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసిందని, దానిలో మన గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి సహాయ సహకారాలు చాలా ఉన్నాయని కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, స్థానిక సీడీపీఓ బాల త్రిపుర సుందరి, ఐఔ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం -- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జనవరి 27:** దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగ లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్స్, ఎలక్ట్రికల్ మోటార్ ట్రై వీల్ బైక్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు హెల్మెట్లను కూడా అందజేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల, వయోవృద్ధుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో దివ్యాంగులకు చేయూత అందించేలా వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మిర్యాలగూడ నియోజకవర్గ దివ్యాంగులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల ఆశీర్వాదాలను పొందుతోందని ఆయన పేర్కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి ఎల్లప్పుడూ అండగా



ఉంటానని, అన్నలా వారి ముందు నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, గాయం ఉపేందర్ రెడ్డి, శాగా జలంధర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేఖల మమత, దామరచర్ల ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్. చంద్రకళ, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, సూపర్ వైజర్లు పద్మ, నజీమా బేగం,రాధిక, వికలాంగుల సంఘం నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు మారుపేరు రాంరెడ్డిపల్లి: సమస్య ఏదైనా 'సై' అంటున్న యువత



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):**-మారుతున్న కాలంతో పాటు మనుషుల మధ్య సంబంధాలు మారుతున్నా, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మర్రిగూడ మండల పరిధిలో ఉన్న, రాంరెడ్డిపల్లి గ్రామం మాత్రం ఆదర్శంగా నిలుస్తోంది. కులమతాలకు అతీతంగా, పాత కక్షలను పక్కనపెట్టి ఆ గ్రామస్తులు ప్రదర్శిస్తున్న ఐక్యత, ఇప్పుడు మండలవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఒకప్పుడు రాజకీయ కారణాలతోనో లేదా ఇతర గొడవలతోనో, చిన్నపాటి మనస్పర్థలు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ గ్రామస్తులు పక్కనపెట్టేస్తారు. "గతం గతః" అంటూ పాత పంచాయతీలను చెరిపివేసి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా అందరూ ఒక్కటవుతారు. ముఖ్యంగా యువత ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేసి, గ్రామంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. ?ఊరిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా, అది తమ సొంత ఇంటి సమస్యగా భావించి స్పందించడం ఇక్కడి ప్రత్యేకత. ? ఏ విషయంలోనైనా యువత అంతా ఏకతాటిపై నిలబడి నిర్ణయం తీసుకుంటున్నారు. అంతా మాదే.. అంతా మనదే' అనే భావం ప్రతి యువకుడిలో కనిపిస్తోంది.ఆదర్శంగా నిలుస్తున్న బంధం, రాంరెడ్డిపల్లి గ్రామస్తుల మధ్య ఉన్న, ఈ బాగోద్వేగపూరితమైన బంధం చూస్తుంటే ఇతరులు సైతం ముగ్ధులవుతున్నారు. సమస్య వస్తే ఎదురుదాడి చేయడం కాకుండా, ఐక్యంగా నిలబడి పరిష్కరించుకోవడం వల్ల గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొంది. గ్రామస్తుల మధ్య ఉండాల్సిన అసలైన, స్నేహపూర్వక వాతావరణానికి రాంరెడ్డిపల్లి ఒక నిలువుటద్దంలా నిలుస్తోంది. ఈ ఐక్యత ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఈ గ్రామం మరిన్ని, విజయాలను సాధిస్తుందని మండల ప్రజలు భావిస్తున్నారు..

## క్షణాల్లో గోదామంతా పొగలు -- భారీ ఆస్తి నష్టంలి

- షార్ట్ సర్క్యూట్?తో పేపర్ రోల్స్ గోదాంలో మంటలు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జనవరి 27:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్?లో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టపాకాయల తయారీలో ఉపయోగించే పేపర్ రోల్స్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే గోదామంతా దట్టమైన పొగలతో నిండిపోయింది.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో పేపర్ రోల్స్ తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. గోదాం వద్ద నిలిపి ఉంచిన ఒక బైకు కూడా మంటల్లో కాలిపోయింది. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.ప్రమాదం అదుపులోకి రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు.